తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం



## నిజామాబాద్

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


## సనాతన ధర్మంమే మనల్ని కాపాడుతుంది

○ మం.పి ధర్మపురి ఆరావింద్



**బోధన్, ఫిబ్రవరి 12 పిబ్రవరి(ప్రజా జ్యోతి) :** సనాతన ధర్మం తోనే భారతదేశం అభివృద్ధి సాధ్యమని, ఆ సనాతన ధర్మమే మనల్ని కాపాడుతుందని

మిగతా 2లో..

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) ఎస్.కిరణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన పి.యాదిరెడ్డిని బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో ఎస్.కిరణ్ కుమార్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# తుది దశకు చేరుకున్న ఈవీఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ పర్యవేక్షించిన కలెక్టర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియ తుది దశకు చేరుకుంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్రమం తప్పకుండా ప్రతిరోజూ ఈ.వీ.ఎం గోడౌన్ ను సందర్శించి ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం సైతం కలెక్టర్ ఎఫ్.ఎల్.సి ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. గడిచిన వారం రోజుల నుండి నిర్విరామంగా ఈ ప్రక్రియ కొనసాగుతుండగా, ఇప్పటివరకు ఎన్ని ఈవీఎం ల ప్రాథమిక పరిశీలన పూర్తి చేశారు, ఇంకెన్ని ఈవీఎంల



పరిశీలన జరపాల్సి ఉంది...తదితర వివరాల గురించి కలెక్టర్ సంబంధిత ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 2904 బ్యాలెట్ యూనిట్లు, 2014 కంట్రోల్ యూనిట్లు, 2345 వీ.వీ.ప్యాట్ లకు గాను ఆదివారం నాటికే బీ.యులు 57 శాతం, సీ.యులు 74 శాతం, వివి.ప్యాట్లు 58 శాతం ప్రాథమిక పరిశీలన పూర్తయ్యిందని



అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మరో రెండు రోజుల్లో ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే ఎఫ్.ఎల్.సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండమ్ పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, విజయేందర్ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# జిల్లా లో ఖాళీ అవుతున్న బి ఆర్ ఎస్ పార్టీ

### ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి, ఎం ఎల్ సి కవిత కు షాక్ ఇచ్చిన సుమీర్ అహ్మద్.

### ఈ గట్టు నుంచి ఆ గట్టుకు.. నిజామాబాద్ జిల్లాలో మొదలైన ఫిరాయింపుల పర్వం..

### రోజు రోజుకు బలపడుతున్న కాంగ్రెస్ పార్టీ.

**(ప్రజాజ్యోతి -నిజామాబాద్/ నందిపేట్)** తెలంగాణలో ప్రభుత్వం మారి రెండు నెలలు అయిందో లేదో.. అప్పుడే జిల్లా లో జంపుల సీజన్ షురూ ఆయింది.





కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ను కారు పార్టీ ఎదుర్కోలేకపోతే భవిష్యత్తులో బి ఆర్ ఎస్ ఖాళీ అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

తెలంగాణలో ప్రభుత్వం మారి రెండు నెలలు అయిందో లేదో.. అప్పుడే జంపుల సీజన్ షురూ అయింది.

కండువా మార్చాలనుకునే నేతలకు జిల్లా గులాబీ పార్టీ బాస్ జీవన్ రెడ్డి అడ్డుకట్ట వేయగలడా?

బీజేపీ, కాంగ్రెస్.. ఒకటి దేశంలో అధికార పార్టీ, ఇంకోటి రాష్ట్రంలో అధికార పార్టీ దాదాపు పదేళ్లపాటు తెలంగాణను

మిగతా 2లో..


ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

**జర్నలిస్టులు కావలెను**

**మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...**

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్పల్లి, వేల్పూర్, కమ్మర్పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

# సనాతన ధర్మంమే మనల్ని కాపాడుతుంది

(మొదటిపేజీ తరువాయి..)

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. సోమవారం బోధన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మోహన్ రెడ్డి తో కలిసి ఎంపి అరవింద్ బోధన్ లో పర్యటించారు. పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివ మందిర ప్రాంగణంలోని గోశాలలో గోమాతలకు ప్రత్యేక పూజలు చేశారు. గోశాల అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయాని కమిటీ ప్రతినిధులకు తెలిపారు. శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడారు. అయోధ్య నగరానికి రామ్ లల్లా రావడంతో హిందువుల 500 ఏళ్ల కల సాకారమయిందని, ఇది దేశానికి ఎంతో శుభపరిణామమని ఆనందం వ్యక్తం చేశారు. మధుర లో శ్రీ కృష్ణ జన్మస్థలం ఆలయం, కాశీలోని ఆలయం ధ్వంసం చేసినట్లు స్పష్టంగా కనబడుతుందని, అయోధ్య రామ మందిరం గురించి న్యాయస్థానం నుండి ఎలా తీర్పు వచ్చిందో ధ్వంసం చేసిన ఆలయాల గురించికి కూడా న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. బోధన్ పట్టణంలో కూడా ఆలయాల ధ్వంసం స్పష్టంగా కనబతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో హిందూ సంప్రదాయాలు అనగదొక్కబడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దేశంలో కనుమరుగు అవుతుందని ఎద్దేవా చేశారు. ముందుగా మార్కండేయ మహర్షి జయంతి పురస్కరించుకొని పట్టణంలోని రాకాసిపేట్ లో గల మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షుడు బాలరాజు, గోశాల కమిటీ ప్రతినిధులు నేపాల్ సింగ్, వినోద్ పట్వారి, ఆలయ చైర్మన్ బీర్కూర్ శంకర్, తదితరులు ఉన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కరుణాకర్ రెడ్డి.



**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12**

హైదరాబాద్ లోని నిజామాబాదు రూరల్ ఎం ఎల్ ఏస్వ గృహం లో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పుట్టినా రోజు సందర్భంగా రాష్ట్ర రెడ్డి ఐక్య వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సెపక్ తక్రా రాష్ట్ర అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి అయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సత్కరించారు.

# జిల్లా లో ఖాళీ అవుతున్న బి ఆర్ ఎస్ పార్టీ

ఏలిన బీఆర్ఎస్.. ప్రస్తుతం ప్రతిపక్షంలో కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. అధికారాన్ని కోల్పోయిన కారు పార్టీ.. తిరిగి పూర్వవైభవం తెచ్చుకోవాలనే ఆశతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఇటీవల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన పేరుతో జిల్లాల్లో సమావేశాలు జరిపి కార్యకర్తలకు నాయకులకు భరోసా కల్పిస్తున్నప్పటికి రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల తో గోడ దూకడానికి సిద్ధమవుతున్న నేతల తీరు ఆ పార్టీకి తలనొప్పిగా మారుతోంది. అధికారం దక్కించుకుని దూకుడుమీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెరవెనుక ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలే లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో పావులు కదుపుతోంది అలాగే జిల్లా స్థాయి లో ద్వితీయ శ్రేణి నాయకులను కాంగ్రెస్ లో చేర్చుకోవడనికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నిజామాబాద్ ఎంపీ సీటు ను కచ్చితంగా గెలవాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. బీఆర్ఎస్ నేతలనే టార్గెట్ చేసింది. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిపక్షంలో కూర్చోడానికి ఇబ్బంది పడే నాయకులు అధికారపక్షం వైపు రావడం కూడా చాలా కామన్. అయితే లోక్‌సభ ఎన్నికల ముందు ఈ జంపింగ్ ఎపిసోడ్.. రాజకీయాలను హీటెక్కిస్తోంది. మునుముందు ఇంకెందరు కారు దిగుతారో అని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలోనే ప్రజాజ్యోతి ప్రచురించిన "రాలుతున్న గులాబీ రేకులు" కథనం అక్షరాల నిజం అవుతున్నది. తెలంగాణ రాజకీయాల్లో సంచలనాలు జరగబోతున్నాయా? రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి పొలిటికల్ సీన్ మారిందా? అంటే అవుననే తెలుస్తోంది. కాంగ్రెస్ కు ఇంకా మంచి రోజులు రాబోతున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఎవరూ ఊహించని సంచలనాలు త్వరలో జరగబోతున్నాయని అంటున్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని, రాజకీయ పునరేకీకరణ పేరున, ఇతర పార్టీలలో గెలిచిన ఎమ్మెల్యేలను ఆకర్షణ మంత్రంతో ఎగరేసుకుపోయిన అప్పటి ముఖ్యమంత్రి కే సి ఆర్ కు అదే దిశలో ఇప్పుడు ఎదురు గాలి మొదలైందని తెలుస్తోంది. . గతంలో గత్యంతరం లేక కాంగ్రెస్ ను వదిలి గులాబీ పార్టీలో చేరిన చాలా మంది నాయకులు మళ్ళీ సొంతగూటికి చేరేందుకు సిద్ధంవుతున్నారని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీతో దశాబ్దాల అనుబంధం ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు చాలామంది అప్పటి ఎం ఎల్ ఏ ల బాధలు భరించలేక తెరాసలో చేరి ఉక్కపోతకు గురవుతున్నారు.

సీనియర్ నేతగా ఉన్నా తమకు గుర్తింపు దక్కలేదని గుంపులో గోవిందయ్యలా మిగిలి పోయామని ఆశహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పునర్జీవనం పొంది అధికారంలోకి రావడంతో తిరిగి సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మాతృ సంస్థకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తామని చెప్తున్నారు. ఇంతకాలం గత్యంతరం లేక పార్టీలో సర్దుకు పోయిన నాయకులు తిరిగి సొంత గూటికి చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీని వదిలి తెరాసలో చేరినవారే కాకుండా, తెరాస బీజేపీలో ఉన్న నాయకులు సైతం కాంగ్రెస్ టచ్'లోకి వస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రాష్ట్ర బాస్ కేసీఆర్ జిల్లా బాస్ జీవన్ రెడ్డి లు గత 10 సంవత్సరాలుగా ప్రయోగించిన ఆకర్ష్ మంత్రం ఇప్పుడు రివర్స్ గేర్‌లో దూసుకు వస్తోందని, తెరాస వర్గాల్లోనే బలంగా వినిపిస్తోంది. ఘర్ వాపసి అయిన సుమీర్ అహ్మద్ ఆర్ ఎస్ ను విడిచి కాంగ్రెస్ లో జాయిన్ కండువా కప్పి ఆహ్వానించిన మహమ్మద్ అలీ షబ్బీర్ , మహేష్ కుమార్ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నేత ఏక్టివ్ లీడర్ సుమీర్ అహ్మద్ బి ఆర్ ఎస్ పార్టీని వీడిచి ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరి ఘర్ వాపసి అయ్యారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అలీ షబ్బీర్ -మహేష్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తమ పాత మిత్రుడు అనివార్య కారణాల వలన గతంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికీ ఆయనకు గాని ముస్లిం మైనార్టీలకు గాని గుర్తింపు దక్కలేదని కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు గుర్తింపు ఉంటుందని నమ్మకంతో మళ్లీ ఘర్ వాపసి అయి తమ సొంత పార్టీ అయిన కాంగ్రెస్ చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు, తమ పాత మిత్రుడు తమతో మళ్లి కలిసి రావడం శుభసూచకం అన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే తన ప్రయాణం.

టిఆర్ఎస్ ను వీడిచి తన సొంత ఇంటి పార్టీ అయిన కాంగ్రెస్ లో చేరడం అంటే తన సొంత ఇంటికి తిరిగి వచ్చినట్లు ఉందని సుమీర్ అహ్మద్ ఆనందం వ్యక్తం చేశారు. 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన కాంగ్రెస్ పార్టీ తోనే ముస్లిం ల అభివృద్ధి జరుగుతుందని నమ్మకం తో పాటు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి అవుతుందని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు.జిల్లా లోని 5 అసెంబ్లీ నియోజక వర్గా పరిధిలోని ముస్లింలలో సుమీర్ అహ్మద్ కు మంచి పట్టు ఉంది, దింతో రానున్న పార్లమెంట్ ఎన్నికలో ముస్లింల ఓటు బ్యాంకు ను పూర్తిగా కాంగ్రెస్ వైపు మళ్లింపు దిశగా సీనియర్ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, అడ్వొకేట్ నజీబ్ అలీ, పాపా ఖాన్, ఖాజా ఫక్రోద్దీన్, ఉబెద్ బిన్ హందన్ తదితరులు ఉన్నారు.

# రైతుల అభివృద్ధికి పాటుపడాలి

## మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి



**కామారెడ్డి, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోనివర్ని సహకార సంఘాల్లో అవినీతికి తావివ్వకుండా రైతుల అభివృద్ధికి పాటుపడాలని మాజీ ఎమ్మెల్యే బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి సూచించారు. ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడ్డ జాకోర సహకార సంఘం అధ్యక్షులు దశరథ్ ప్రమాణస్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడారు. గత పాలకవర్గం చేసినవిధంగా అవినీతి అక్రమాలకు తావుఇవ్వకుండా రైతే అభివృద్ధి లక్ష్యంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రైతు ప్రభుత్వం గా ఏర్పడిన రేవంత్ మంత్రివర్గం సహకార రంగం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని జాకోర విండో అభివృద్ధికి మంత్రులు, ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. చిన్న సన్నకారు రైతులకు రుణాలు ఇప్పించి వ్యవసాయ రంగం అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ఇప్పటికే రెండిటిని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మిగతా నాలుగు గ్యారంటీల అమలుకు మంత్రివర్గం సన్నాహాకాలు చేస్తుందని రైతులకు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రమాణ స్వీకార సమావేశంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు , రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ ,పిసిసి డెలిగేట్ కునిపూర్ రాజిరెడ్డి, దామరంచ సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి గారు, సహకార సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన దశరథ్, చందూర్ వైస్ ఎంపీపీ దశగౌడ్, బాన్సువాడ మాజీ జెడ్పిటిసి రత్నకుమార్ మాసాని శ్రీనివాస్ రెడ్డి మోస్రా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, వర్ని మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబా, గంగా ప్రసాద్, మాజీ సర్పంచ్ కల్యాబాయి, డైరెక్టర్లు కన్న శంకర్, సాయిలు ప్రశాంత్ పటేల్ పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగయ్య

**కామారెడ్డి, ఫిబ్రవరి 12, ( ప్రజా జ్యోతి)**

దళిత మహిళ పై దాడి చేసిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులతో కలిసి జిల్లా ఎస్పీ సింధు శర్మ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడారు దళిత మహిళపై వివక్షను చేసి ఇష్టానుసారంగా కారంపొడి చల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకే జిల్లా ఎస్పీ సింధు గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని. ఇట్టి విషయంలో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ గారు తెలిపారని. ఈ కేసులో ఇంకా ఎంతమంది ప్రమేయం ఉన్న ఆట్టి వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు గజ్జల చిన్న రాజు, లింగంపేట మండల అధ్యక్షులు మన్నె నరేష్, సదాశివనగర్ మండల అధ్యక్షులు భూపల్లి కవిన్, మండల కన్వీనర్ జగ్గ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నం రాజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల సత్యం, సీనియర్ భూపల్లి గణేష్ పాల్గొన్నారు

## పారిశుద్ధ వారోత్సవాలపై గ్రామంలో ర్యాలీ



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 :** గ్రామాలలో ప్రత్యేకంగా పరిశుద్ధ వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశాల మేరకు కార్యక్రమాలను చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి, డి ఈ ముని నాయక్ తెలిపారు. సోమవారం రెంజల్ మండలంలోని నీల గ్రామంలో వారోత్సవాల భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పించారు. ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంకుడు గుంతలను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉన్నటువంటి మురికి కాలువలను ప్రత్యేక కార్మికుల చేత శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, కరోబార్ రమేష్, క్షేత్ర సహాయకులు నారాయణ, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 :** కందకుర్తి గోదావరి నదిలో యువకుడు దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే నిజామాబాద్ జిల్లా బోధన్ లోని రాకాసిపేట్ చెందినటువంటి సయ్యద్ కలిముల్లా ( 33) అనే వ్యక్తి గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య సయ్యద్ సుల్తానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లయితే తెలిపారు. మృతుడు గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా దానిలో నష్టపోవడంతో అప్పుల పాలు కావడంతో వాటిని తీర్చలేక, మనస్తాపానికి గురై ఆదివారం రోజున సాయంత్రం సమయంలో గోదావరి నదిపై బైకు మరియు సామాగ్రిని ఉంచి, నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఆయన మృత్తిపై ఎటువంటి అనుమానం లేదని భార్య ఫిర్యాదులు పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని బోధన్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

## రెంజల్ ఎంపీడీవో శంకర్ బదిలీ, ఇన్చార్జిగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలను స్వీకరిస్తున్న దృశ్యం

**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 :** రెంజల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించినటువంటి బి శంకర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో గా సూపరిడెంట్ శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం కార్యాలయంలో ఎంపీడీవో బాధ్యతల నుండి శంకర్ సంగారెడ్డికి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో బాధ్యతలను శ్రీనివాస్ స్వీకరించారు. ఎంపీడీవో శంకర్ ఎడపల్లి నుండి డిప్యూటేషన్ పై రెంజల్ ఎంపీడీవో గా రెండు సంవత్సరాలు విధులు నిర్వహించి మండలంలోని ప్రజలకు నాయకులకు అధికారులకు కలుపుకొని విధులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ గౌసుద్దీన్ సిబ్బంది ఉన్నారు.

# వన్ డిస్టిక్ వన్ ఎగ్జిబిషన్ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ మరియు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సంయుక్తంగా ODOE పేరుతో ఒక అసాధారణ చొరవను ప్రవేశపెట్టాయి, ఇది తెలంగాణ రాష్ట్రంలో విప్లవాత్మకమైన గ్రామీణ ఆవిష్కరణలు ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఒక గొప్ప వేదికగా ఉపయోగపడుతుంది.

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (NABARD) సహకారంతో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (TSIC), 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ఎగ్జిబిషన్' (ODOE) అనే కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ సంచలనాత్మక పైలట్ ప్రాజెక్ట్ తెలంగాణలోని మూడు జిల్లాలు – భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్ మరియు నిజామాబాద్ లలో ఫిబ్రవరి 15, 16, 17 తేదీలలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుంది.

కార్యక్రమాలు జరిగే స్థలాలు:

కొత్తగూడెం – ఐడిఓసి (IDOC)

మహబూబ్ నగర్ – శిల్పారామం

నిజామాబాద్ – రాజీవ్ గాంధీ ఆడిటోరియం

వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ మరియు గ్రామీణాభివృద్ధిలో అట్టడుగు సవాళ్లను పరిష్కరించేందుకు మార్కెట్కు సిద్ధంగా ఉన్న, తక్కువ-ధర ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ODOE 30 మంది పల్లె సృజన, TSIC ఆవిష్కర్తలను ఒకచోట చేర్చి, TSICచే నిశితంగా పరిశీలించి, ప్రోత్సహించబడింది. తెలంగాణలోని గ్రామీణ ఆవిష్కర్తలు రూపొందించిన స్థానిక పరిష్కారాలను ప్రోత్సహించే వేదికను రూపొందించడం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం.

నాబార్డ్ సహకారంతో వరుసగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం 15న కొత్తగూడెంలో, 16న మహబూబ్నగర్లో, 17న నిజామాబాద్లో జరగనుంది. ఎగ్జిబిషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం సాంప్రదాయ వాణిజ్య సమర్పణల నుండి భిన్నంగా గ్రామీణ మరియు అట్టడుగు ఆవిష్కరణల కోసం మార్కెట్ను ఏర్పాటు చేయడం. కస్టమర్ ఎంగేజ్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్ మరియు వాల్యూ చైన్ డెవలప్మెంట్ వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడంతో, ఈ ఈవెంట్ లబ్ధిదారులకు ఇన్వెంటివ్ సొల్యూషన్లను అన్వేషించడానికి మరియు అవలంబించడానికి అమూల్యమైన అవకాశాన్ని అందిస్తుంది, జాగ్రత్తగా ఎంపిక చేసిన అట్టడుగు ఆవిష్కర్తల సమూహం ఆలోచనాత్మకంగా అందించబడింది.

ఎగ్జిబిషన్లకు రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పిఓలు), స్వయం సహాయక బృందాలు, స్థానికులు, కళాశాల విద్యార్థులు సహా ప్రతి జిల్లాలో 750కు పైగా హాజరయ్యే అవకాశం ఉంది. వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిలో వినూత్న పరిష్కారాల విస్తరణ, రైతులు మరియు స్థానిక కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, జీవితకాల ప్రాప్యత మరియు తక్కువ-ధర, స్థిరమైన పరిష్కారాలు, పాల్గొనే 30 ఆవిష్కర్తలకు మార్కెట్ యాక్సెస్ మరియు వ్యాపార అవకాశాలపై అవగాహన వంటివి ఆశించిన ఫలితాలలో ఉన్నాయి. ఈ కార్యక్రమం తెలంగాణలో ఆవిష్కరణలకు నోడల్ బాడీగా ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడం కోసం యొక్క ఎజెండాను మరింత సులభతరం చేస్తుంది.

నాబార్డ్ గురించి:

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డ్ ) అనేది భారతదేశపు అత్యున్నత అభివృద్ధి బ్యాంకు, ఆర్థిక మరియు ఆర్థికేతర జోక్యాలు, ఆవిష్కరణలు మరియు సంస్థాగత అభివృద్ధి ద్వారా స్థిరమైన మరియు సమానమైన వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. ఈ సంస్థ రైతులకు సాధికారత కల్పించడంలో, ఆర్థిక సమ్మేళనాన్ని ప్రోత్సహించడంలో మరియు జాతీయ అభివృద్ధి యొక్క విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రకృతి దృశ్యంలో సానుకూల మార్పులను ఉత్ప్రేరకపరచడంలో చోదక శక్తిగా కొనసాగుతోంది.

తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (తసిక్ ) గురించి:

తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (ఇక్కడ తసిక్ ఫౌండేషన్ అని పిలుస్తారు) అనేది తెలంగాణ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ %డ% కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ఒక చొరవ. తెలంగాణ రాష్ట్రంలో కల్చర్ ఆఫ్ ఇన్నోవేషన్ను నిర్మించడం మరియు పెంపొందించడం కోసం తసిక్ 2017లో స్టేట్ ఇన్నోవేషన్ పాలసీ కింద ఏర్పాటు చేయబడింది. ఈ రోజు, ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొదటి ప్రతిస్పందనగా గుర్తించబడిన ఇన్నోవేటర్లు, స్టార్ట్-అప్లు, వ్యవస్థాపకులు మరియు ఇన్నోవేషన్ ఉత్ప్రేరకాలుగా రాష్ట్రం-మొత్తం-అప్రోచ్తో సమ్మిళిత ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

## యాద్గార్ పూర్ గ్రామవాసి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక





**కోటగిరి, ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి,** ఆర్ఎస్ఐ చంద్రశేఖర్ గౌడ్ కామారెడ్డి రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ ఫిబ్రవరి 8 – 11 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5 వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ 2024 లో 400 మీటర్ల రన్ లో గోల్డ్ మెడల్ సాధించి శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపి కావడం జరిగింది ఇతని స్వగ్రామం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని యాద్గార్పూర్ గ్రామం తండ్రి అంజాగౌడ్ తల్లి లక్ష్మి వీరికి నలుగురు సంతానం మొదట ఇద్దరు కూతుర్లు తర్వాత చంద్రశేఖర్ గౌడ్ మూడవ సంతానం 2018 వ సంవత్సరంలో ఆర్ఎస్ఐ గా జాబ్ సాధించిన తర్వాత ఆరు ఏళ్ళ కామారెడ్డి ఎస్పీ ఆఫీసులో ఎంటీవో గా ప్రస్తుతం ఆర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు దేశం ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు తన వంతు కృషి గా తనకు అవకాశం వచ్చిన రంగంలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి పేరు తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ రంగాన్ని కాంపిటీషన్లో పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా మార్కండేయ జయంతి



ముప్కాల్ : మండలం లోని పద్మశాలి సంఘం మూడు పంథాల ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.సంఘంలో యజ్ఞం, పూజలు నిర్వహించడం, అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మూడు పంథాల అధ్యక్షులు చిల్క గోపాల్, చిన్నయ్య,చిల్క సుదర్శన్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవీపేటలో ఘణంగా మార్కండేయ జయంతి వేడుకలు .

**నవీపేట ,ప్రజాజ్యోతి ,ఫిబ్రవరి -12 .** నవీపేట మండలంలోని నవీపేట , జన్నెపల్లి శ్రీ భక్త మార్కండేయ మందిరాలలో మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘణంగా నిర్వహించారు ..శాస్త్రోక్తంగా బాలమార్కండేయ ప్రతిమను ఊయలలో పవళింపచేసి లాలిపాటలతో అలరించారు .పద్మశాలి జెండాను ఆవిష్కరించారు .ప్రత్యేక పూజలతో పాటు అభిషేకము , యజ్ఞం ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు .సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు లొకం నర్సయ్య , పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మ్యాక లక్ష్మణ్ , గంజి గణేశ్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## మార్కెట్ యాడ్ షెడ్ ప్రారంభించిన మేనేజర్



**రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12 :** వినియోగదారులకు వ్యాపారస్తులకు అనుగుణంగా ఉండేందుకై మార్కెట్ యార్డ్ షెడ్డును నిర్మాణం చేపట్టడం హర్షనీయమని నా బర్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని సాహాపూర్ మార్కెట్ యార్డులో ఇటీవల నూతనంగా నిర్మించినటువంటి మార్కెట్ షెడ్డు ఆమె ప్రారంభించారు. వ్యాపారస్తులకు వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ద్వారా నా బర్డ్ నిధులు మంజూరు చేసి, షెడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీనిని వ్యాపారస్తులు టెండర్ ద్వారా తీసుకొని వ్యాపారాలు కొనసాగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ప్రవీణ్, జడ్పిటిసి మేక విజయ, ప్రత్యేక అధికారి ఎంపీఓ గౌస్ ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ మాజీ సర్పంచ్ లు ఎకర్ పాషా, జావిదోద్దిన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిజామాబాదు రూరల్ ఎం మ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ యూనివర్సిటీ NSUI నాయకులు



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గారికి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ విశ్వవిద్యాలయ NSUI అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు అల్లూర్ రాజేందర్, బానోత్ సాగర్ నాయక్ తదితరులు సన్మానించడం జరిగింది.

## గ్రామీణ భారత్ బంద్ సమ్మెను విజయవంతం చేయాలి....

**- ఆశా కార్యకర్తల సమ్మె నోటీసు...**



**రుద్రూర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** ఫిబ్రవరి 16న కార్మిక సంఘాలు తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ సమ్మెను విజయవంతం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రుద్రూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా సిద్దిఖకు సమ్మె నోటీసు అందజేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ, జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఆశా కార్యకర్తలందరూ పాల్గొంటారని నోటీసులో పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మహిళా ఉద్యోగుల పట్ల మొండిగా వ్యవహరిస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్, యూనియన్ అధ్యక్షురాలు వాణీ, కార్యదర్శి భూలక్ష్మి, నాయకులు పుష్ప, నిర్మల, ఇందిరా తదితరులు ఉన్నారు.

## మోకనుపల్లిలో యువకుని అనుమానాస్పద మృతి .

**నవీపేట, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**



నవీపేట మండలం మోకనుపల్లి లో రొడ్డ అనిల్ (27 )అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు . ఎస్ .ఐ .యాదగిరి గౌడ్ వివరణ ప్రకారం అనిల్ గత రెండు రోజుల క్రితం ఇంటినుండి వెళ్లి తిరిగి రాలేదు .కుటుంబీకులు బంధువుల కు వాకబు చేసిన ఆచూకీ తెలియ లేదు .సోమవారం గ్రామ సమీపంలోని చెరువులో శవమై తేలుతూ కనిపించాడు .మృత దేహానికి కాళ్లు ,చేతులు కట్టి వేసి ఉండటంతో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి శవాన్ని చెరువులో పడవేసి ఉండవచ్చనే అనుమానాలు రేకెత్తుతున్నాయి . ఏసీపీ కిరణ్ కుమార్ ,సిఐ నరేష్ సంఘటన స్థలానికి చేరి పరిశీలించారు ..మృతుని తల్లి ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు .

# రాష్ట్ర స్థాయి పోటీలకు కృష్ణవేణి విద్యార్థులు




**ముప్కాల్ (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు అబాకస్, వేద గణితం పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్ తెలిపారు. మొన్న శనివారం నాడు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ముప్కాల్ కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. మరో నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతులు గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంలో సోమవారం నాడు ఉదయం పాఠశాల ఆవరణలో గెలుపొందిన విద్యార్థులకు, వారి వారి తల్లిదండ్రుల సమక్షంలో బహుమతులను అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పోటీపడే విద్యార్థులకు ఈ నెల 25వ తేదీన హైదరాబాద్ లోజరిగే అంతర్ రాష్ట్ర అబాకస్, వేద గణిత పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చవాన్, అబాకస్, వేదగణిత ఉపాధ్యాయులు ప్రసన్న, మౌనిక, గౌతమి, స్వర్ణలత, డైరెక్టర్లు నర్సయ్య, రాజేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## 10నెలల పిల్లల నుండి 5 సంవత్సరాల పిల్లాకు విటమిన్ ఏ పంపిణి.



**మోపాల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** మోపాల్ మండలంలోని కులాస్పూర్ సెక్టార్ త్రి న్యాలకల్ గ్రామం లో సోమవారం విటమిన్ ఏ ప్రోగ్రాం చేయడం జరిగిందని అంగన్వాడీ టీచర్ రజిత తెలిపారు. ఈ పంపిణి కార్యక్రమం ఫిబ్రవరి 12 నుండి 20 తేదీ వరకు ఉంటుందని కావున పది నెలల వయస్సు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఏ విటమిన్ వేయడం జరుగుతుందని కావున పిల్లల యొక్క తల్లి తండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి పిల్లలకు ఏ విటమిన్ వేయించాలని రజిత తెలిపారు.

## రూరల్ ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్బంగా పండ్ల పంపిణి.



**మోపాల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** మోపాల్ మండలం లో డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి 60వ పుట్టిన రోజు సందర్బంగా కస్తూర్బా బాలికల హాస్టల్ లో విద్యార్థిని లకు పండ్లు ఫలాలు పంచడం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు ముప్పా గంగారెడ్డి మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పుట్టిన రోజు సందర్బంగాపండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అలాగే అయన ఆయురారోగ్యాలతో ఉండాలని రూరల్ నియోజకవర్గం ప్రజల ఆశీషులతో నియోజకవర్గం అభివృద్ధి కి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో శేఖర్ గౌడ్ నర్సింగపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు నరహరి విట్టల్ అంబాలాల్ యేరోల్ల సాయిలు డాక్టర్ శ్రీను బుజ్జన్న శశి కిరణ్ బాబు మోపాల్ మైనారిటీ నాయకులు ఎండీ అనీస్ ఫరూక్ పాల్గొన్నారు.

## తాళ్ల రామడుగు గ్రామ స్పెషల్ ఆఫీసర్ కు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**సిరికొండ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన స్పెషల్ ఆఫీసర్ కు కాంగ్రెస్ నాయకులు గ్రామ అభివృద్ధి లో మీ పాత్ర చిరస్మరణి యంగ ఉండాలని వారు కోరారు. అందుకు డిప్యూటీ ఎమ్మార్వో ప్రవీణ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆవుల సతీష్, బకారం రవి, కుందేల శ్రీనివాస్, బకారం సంతోష్, ఆవుల కిష్టారెడ్డి, ప్రశాంత్, బాలకిషన్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆవుల సతీష్



**డిచ్పల్లి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 12:** డిచ్పల్లి మండలని ధర్మారం గ్రామంలోని పి హెచ్ ఆర్ కన్వెన్షన్ లో ఎమ్మెల్యే భూపతి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తాళ్ళ రామడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల సతీష్, ఆవుల కిష్టారెడ్డి తాటిపల్లి ప్రశాంత్, గంగ కిషన్, నర్సయ్య,పల్లి కొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రూరల్ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**సిరికొండ,ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి 60వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి, కుందేళ్ళ శ్రీనివాస్, రొండ్ల గోవర్ధన్ రెడ్డి పంచ మహేష్ రెడ్డి బాకారం సంతోష్ శ్రీనివాస్ ఎన్నం శ్రీకాంత్ రెడ్డి దేగం చిన్న సాయన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 16 కబడ్డీ జట్టు ఎంపిక



**సిరికొండ,ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 విభాగంలో బాల,బాలికలకు కబడ్డీ పోటీలను నిర్వహించి 16 మంది చొప్పున (బాల,బాలికలు) క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంద్యాల లింగయ్య సోమవారం రోజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులను సూర్యాపేటలో ఈ నెల 16 నుంచి 19 వరకు జరిగే 33వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పంపనున్నట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, పీడీ రాజ్ కుమార్, టి.సాయన్న, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## కలకలం రేపుతున్న చిన్నారుల కిడ్నాప్ లు...

*- భయందోళనలో గ్రామస్తులు....*

*- ప్రధాని కూడలిలు, పాఠశాలల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి....*

**రుద్రూర్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) : ధ** నిజామాబాద్ జిల్లాలో చిన్నారుల కిడ్నాప్ లు కలకలం రేపుతున్నాయి. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పలు గ్రామాలల్లో సంచరిస్తూ చిన్నారులను కిడ్నాప్ లు చేస్తున్నారనే వార్తలు చూస్తూనే ఉన్నాం. గత మూడు రోజుల క్రితం రుద్రూర్ గ్రామంలోని గాంధీ చౌక్ వద్ద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాహనంలో వచ్చారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చిన్నారులను పాఠశాలలకు పంపాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నామని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కావున గ్రామంలోని ప్రధాన కూడలిల వద్ద, పాఠశాలల ముందర సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోకి వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పాలని రుద్రూర్ ఎస్సై మహేందర్ తెలిపారు.